www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 31 జనవరి 2024

5

తూర్పుగోదావరి



## కాటన్ బ్యారేజీపై రాకపోకలు నిలిపివేత

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్**

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని కాటాన్ బ్యారేజీపై రాకపోకలను ఫిబ్రవరి 1 నుంచి పదిరోజుల పాటు నిలిపేయనున్నట్టు ఇఇ కాశీవిశ్వేశ్వరరావు తెలిపారు. ఈ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. బ్యారేజీ రోడ్డు మరమ్మతుల నిమిత్తం డిసెంబర్ నెలలో పనులు ప్రారంభించారు. ఈ పనులు ఇంకా పూర్తికాలేదు. దీంతో రాకపోకలను మరో పదిరోజుల పాటు నిలిపేస్తున్నట్టు ఆయన తెలిపారు. .



పనులను పరిశీలిస్తున్న అధికారులు

# ప్రహసనంలా ఇంటర్ విద్య

**పాఠ్య పుస్తకాలు లేకుండానే తరగతుల నిర్వహణ**
**ప్రయోగ శాలల్లోనూ తప్పని వసతుల కొరత**
**ప్రాక్టికల్స్ పరీక్షలకు మొదలైన కసరత్తు**

**ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి**

జిల్లాలో ఇంటర్ విద్య సంక్షోభంలో నడుస్తోంది. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను అందిస్తామని పాలకులు ఇచ్చిన హామీలు నీటిపై రాతలుగా మిగిలిపోయాయి. జిల్లాలో ఇంటర్ విద్యకు అడుగడుగునా సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం పుస్తకాలు సరఫరా చేయకపోవడంతో పాత పాఠ్య పుస్తకాలతోనే ఈ ఏడాది విద్యా సంవత్సరం పూర్తి చేయాల్సిన దుస్థితి నెలకొంది. సైన్సు విద్యార్థులకు అత్యంత కీలకమైన ప్రయోగాలు చేసుకునేందుకు ప్రయోగశాలు కూడా పూర్తిస్థాయిలో లేవు. అక్కడక్కడా ఉన్నా వసతులు అరకొరగానే ఉన్నాయి. మరో వారం రోజుల్లో ప్రాక్టికల్ పరీక్షలు జరగనుండగా నేటికీ ప్రాక్టికల్ తరగతులు పూర్తి చేయని పరిస్థితి నెలకొంది. మరోవైపు అధ్యాపకుల కొరతతో పాఠ్యాంశాలు కూడా 60శాతం కూడా పూర్తికాలేదు.

జిల్లాలో ప్రభుత్వం, కెజిబివి, ఎయిడెడ్ కళాశాల్లో సుమారు 15వేల మంది విద్యార్థులు ఇంటర్ విద్యనభ్యసిస్తున్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో జిల్లా పూర్తిగా వెనుకబడింది. మార్చి 19 నుంచి 20వతేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఫిబ్రవరి 5 నుంచి ప్రాక్టికల్స్ ప్రారంభం కానున్నప్పటికీ ప్రయోగశాలల్లో వసతులు కరువయ్యాయి. ఆలస్యంగా తరగతుల ప్రారంభం, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల విలీనం, సబ్జెక్ట్ అధ్యాపకుల కొరత తదితర కారణాలు ఇంటర్ చదువులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రెగ్యులర్ అధ్యాపకుల బదిలీల పేరుతో ఒప్పంద అధ్యాపకుల తొలగించడం, వీరిని తిరిగి సరైన స్థానాల్లో నియమించకపోవడంతో విద్యార్థులకు బోధించేవారు లేక కొన్ని కళాశాలలు వెలవెలబోతున్నాయి. విద్యాసంవత్సరం మధ్యలో రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలు, మరోవైపు ఎయిడెడ్ కళాశాలలను విలీనం చేయడం వంటి కారణాలతో ఇంటర్ విద్య అస్తవ్యస్తంగా తయారైంది. రెగ్యులర్ అధ్యాపకుల బదిలీలతో ఏర్పడిన ఖాళీల్లో కనీసం ఒప్పంద అధ్యాపకులను సర్దుబాటు చేయలేదు. దీంతో ఆయా సబ్జెక్టులు బోధించేవారు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని కళాశాలల్లో కొన్ని సబ్జెక్ట్ పోస్టులతో ఇతర పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయకపోవడంతో తరగతులన్నీ మొక్కుబడిగా సాగుతున్నాయి. మరోవైపు ప్రయోగశాలల్లో చెప్పేవారు లేకపోవడం, సరైన వసతులు ఏర్పరచకపోవడంతో సైన్స్ విద్యార్థులు బాధలు వర్ణణాతీతంగా మారింది.



**కానరాని మండలానికో జూనియర్ కళాశాల**

మండలానికో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. జిల్లాలో 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. అత్యధిక కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ కూడా జరగలేదు. కొన్నింటిలో అడ్మిషన్లు ఇచ్చినప్పటికీ విద్యార్థులకు బోధన అందించేవారు లేక పోవడంతో సమీప కళాశాలల్లోకి అడ్మిషన్లను బదిలీ చేశారు. జిల్లాలోని కెజిబివిల్లో సైతం ఇంటర్ విద్యార్థినులకు బోధించేందుకు సిబ్బంది నియామకాలను చేపట్టలేదు. ఉన్న సిబ్బందితోనే ఈ ఏడాది ఇంటర్‌ను నడిపించేశారు. ఈ నేపథ్యంలో ప్రాక్టికల్స్, వార్షిక పరీక్షల సమయం గడువు ముంచుకొస్తున్నా సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇంటర్ విద్యపై దష్టి సారించి పరీక్షల సమయంలోనైనా ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రాక్టికల్స్ పరీక్షలకు కసరత్తు పూర్తి**

ఇంటర్మీడియెట్ విద్యార్థుల ప్రాక్టికల్స్ పరీక్షలకు సంబంధించిన కసరత్తుపూర్తయింది. ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుంచి 20 వరకూ, జనరల్ విద్యార్థులకు 11వ తేదీ నుంచి 20వ తేదీ ఈ పరీక్షలు జరుగుతాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, సంక్షేమ కళాశాలల్లో విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షా కేంద్రాల జాబితాను త్వరలోనే ప్రకటిస్తాం.

**- ఎంవివిఎస్. నర్శింహులు, ఆర్ఐఒ, తూర్పుగోదావరి**




నన్నయ యూనివర్శిటీ ముఖద్వారం

# నేడు నన్నయ స్నాతకోత్సవం

**గవర్నర్ అబ్దుల్ నజీర్, పద్మభూషణ్ సుధామూర్తి రాక**
**ఏర్పట్లు పూర్తి : విసి పద్మరాజు**

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, రాజానగరం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 13,14, 15వ స్నాతకోత్సవ వేడుకలు బుధవారం నిర్వహిస్తున్నామని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. స్నాతకోత్సవ ఏర్పాట్లను రిజిస్ట్రార్ జి.సుధాకర్, ఎస్‌పి పి.జగదీష్, జెసి ఎన్.తేజ్‌భరత్, ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి, జిల్లా ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ట్రైల్ రన్ నిర్వహించారు. గవర్నర్ కోసం ఏర్పాటు చేసిన అతిథి గహాన్ని, సభా ప్రాంగణాన్ని స్నాతకోత్సవానికి సంబంధించిన వివరాలను విసి వివరించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్‌టిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో స్నాతకోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. యూనివర్సిటీ ఛాన్సలర్, గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా పట్టాల ప్రదానం జరుగుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా ఇన్ఫోసిస్ ఫౌండేషన్ అధ్యక్షులు, భారతీయ సంఘ సేవకురాలు, రచయిత్రి, కంప్యూటర్ ఇంజినీర్, పద్మభూషణ్ సుధామూర్తి హాజరవుతున్నారని తెలిపారు. ఆమెకు యూనివర్శిటీ నుంచిగౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేస్తున్నామన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో 2019-20, 2020-21, 2021-22 విద్యాసంవత్సరానికి చెందిన పిహెచ్‌డి, పీజీ, పీజీ డిప్లమో, యుజి అండ్ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తి చేసిన వారికి పట్టాలు అందిస్తామన్నారు. ఈ స్నాతకోత్సవానికి వివిధ కోర్సులకు చెందిన 500 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో పిహెచ్‌డి చేసిన వారు 12మంది, గోల్డ్ మెడల్స్ సాధించిన వారు 12మంది, ప్రైజ్ సాధించిన వారు 12 ఉన్నారన్నారు. మూడు విద్యా సంవత్సరాల్లో విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 8,582, అండర్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 50,173 మంది విద్యార్థుల పట్టాలు ఆమోదిస్తారని తెలిపారు. అతిథులుగా హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ జె.శ్యామలరావు, కాలేజీయట్ ఎడ్యుకేషన్ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్, యాప్షి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ఉన్నతాధికారులు, విశ్వవిద్యాలయ ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. స్నాతకోత్సవానికి సంబంధించి విశ్వవిద్యాలయంలోని అధికారులు, అధ్యాపకులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేస్తామన్నారు. విద్యార్థుల పట్టాల పండగను విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని చెప్పారు. పట్టాలు స్వీకరించే విద్యార్థులు సూచించిన నిబంధనలు పాటిస్తూ విద్యాపరమైన విశ్వవిద్యాలయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## ఫ్యాక్టరీ తెరిపించాలని వినతి

**ప్రజాశక్తి - బిక్కవోలు**

కానేడులోని బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో లిమిటెడ్ వారి గ్లూకోజ్ ఫ్యాక్టరీని తెరిపించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఫ్యాక్టరీ కార్మికులు మంగళవారం తహశీల్దార్, ఎంపిడిఒ, ఎస్ఐలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడు ఎ.నాగేశ్వరరావు మాట్లాడారు. బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం 2023 నవంబర్ 28న కార్మికుల పట్ల ఉద్దేశపూర్వకముగా కక్షతో పరిశ్రమ ఉత్పత్తిని నిలుపుదల చేసి లే ఆఫ్ పేరుతో చట్ట విరుద్ధంగా కార్మికులందరిని విధులకు హాజరు కాకుండా చేసిందన్నారు. ఈ విషయాన్ని డిసిఎల్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. చట్టవిరుద్ధంగా లే ఆఫ్ పెట్టారని కార్మిక సంఘంతో సంప్రదింపులు జరిపి పరిశ్రమను యథావిధిగా నడపాలని డిసిఎల్ యాజమాన్యాన్ని ఆదేశించారన్నారు. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యం డిసిఎల్ మాటలను పక్కన పెట్టి ఫ్యాక్టరీని మూసేసిందన్నారు. జీతాన్ని నాలుగొంతులు తగ్గించి ఇచ్చారన్నారు. పరిశ్రమలో కొన్ని యంత్రాలను తరలించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. యంత్రాలను తరలించకుండా గేటు వద్ద కార్మికులు కాపలా కాయాల్సి వస్తుందన్నారు. దీంతో గేటు వద్ద ఉన్న కార్మికులకు తాగునీరు, రాత్రివేళల్లో లైటింగ్ సదుపాయాన్ని లేకుండా చేసి యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ విషయాలను స్థానిక ఎంఎల్ఎ, ఇతర అధికారులకు తెలియజేశామన్నారు. ఈ కక్షతో యాజమాన్యం కార్మికులను తీవ్ర భయభ్రాంతులకు గురిచేస్తుందని తెలిపారు. అధికారులు పరిశ్రమను యధావిధిగా నడిపించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ వి.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటరమణ, కార్మికులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

## యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడేళ్ల కాలపరిమితి విధిస్తూ విడుదల చేసి జిఒలను రద్దు చేయాలని, లేకుంటే సమ్మెలోకి వెళ్తామని ఆంధ్రప్రదేశ్ ఆర్‌పిలు, యానిమేటర్ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు తాటిపాక మధు హెచ్చరించారు. మంగళవారం మధ్యాహ్నం సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం యూనియన్ అధ్యక్షులు ఎం.శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. తొలుత ప్రభుత్వం చేపడుతున్న విధానాలను యూనియన్ ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి ప్రవేశపెట్టారు. భవిష్యత్తు కర్తవ్యాలను యూనియన్ కోశాధికారి కనక ఆమోదించారు. ఈ సమావేశంలో తాటిపాక మధు, ఎం.శ్రీదేవి మాట్లాడారు. ఎలాంటి వేతనాలు లేకుండా ఏళ్ల తరబడి సంఘాల ఏర్పాటుకు కృషి చేసిన యానిమేటర్లకు మూడేళ్లు కాలపరిమితి విధించి తొలగించడం అన్యాయమన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పేదరికాన్ని నిర్మూలించాలని గాని యానిమేటర్లను కాదన్నారు. విఒఎలను మెర్జ్ చేయడం వల్ల వేలాది మంది ఉపాధిని కోల్పోతారన్నారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. సీనియర్ యానిమేటర్లకు ప్రమోషన్లు కల్పించాలన్నారు. ప్రతి నెలా వేతనం వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు వేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా నాయకురాలు లలిత, ఈశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు : ఎస్‌పి

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం**

జిల్లా వ్యాప్తంగా సరిహద్దులో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం వాహన తనిఖీలు కొనసాగించాలని ఎస్‌పి జగదీష్ ఆదేశించారు. రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని తూర్పుగానుగూడెం వద్ద ఉన్న చెక్ పోస్ట్‌ను ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గంజాయి, సారా, మద్యం, నగదు, ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు బోర్డర్ చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. తూర్పు గానుగూడెం వద్ద, రంగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రామేశంపేట వద్ద, కడియం పోలీస్ స్టేషన్ పరిధిలో పొట్టిలంక గ్రామం వద్ద, గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఖమ్మం వెళ్లే మార్గంలో, ఉండ్రాజవరం పోలీస్ స్టేషన్ పరిధిలో పాలంగి గ్రామం వద్ద, నల్లజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వీరవల్లి గ్రామం టోల్ ప్లాజా వద్ద బోర్డర్ చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా గంజాయి, నాటు సారా, మద్యం, నగదు అక్రమ రవాణాలను అరికట్టాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉందన్నారు. సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, వాహన డ్రైవర్లు యజమానులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఆయన వెంట ఈస్ట్ జోన్ డిఎస్‌పి ఎం.కిషోర్‌కుమార్, రాజానగరం సిఐ కాశీ విశ్వనాథం ఉన్నారు.



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్‌పి జగదీష్

**భద్రతా చర్యల పరిశీలన**

జిల్లాలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పర్యటన సందర్భంగా భద్రతా చర్యలను ఎస్‌పి జగదీష్ పరిశీలించారు. నన్నయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ముందస్తు ఏర్పాట్లను ఎస్‌పి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తీసుకోవాల్సిన జగ్రత్తలను ఈస్ట్ జోన్ డిఎస్‌పి సిఎం.కిషోర్‌కుమార్‌కు సూచించారు. గైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను, నన్నయ యూనివర్సిటీ ప్రాంగణాలను పరిశీలించారు. స్నాతకోత్సవం జరిగే ఎన్‌టిఆర్ కన్వెన్షన్ హాల్ వద్ద భద్రత పరమైన అంశాలను పరిశీలించారు. జెసి తేజ్‌భరత్, గవర్నర్ గారి సెక్యూరిటీ అధికారులతో చర్చించారు.

## వేతనాలు నేరుగా చెల్లించాలని వినతి

**ప్రజాశక్తి-తాళ్లపూడి**

ఉద్యోగ బాధ్యతలతో పాటు విధులన్నిటిని తాము నిర్వహిస్తుంటే తమ వేతనాలు మాత్రం ఎంఎల్‌హెచ్‌పిలకు ప్రభుత్వ చెల్లిస్తోందని ఈ విషయంలో తమకు న్యాయం జరిగేలా చూడాలని మండలంలోని సచివాలయ ఎఎన్‌ఎంలు మంగళవారం ఎంపిడిఒ రమణకు వినతిపత్రం అందజేశారు. జిల్లా స్థాయిలో డిఎంహెచ్ఒలకు, మండల స్థాయిలో ఎంపిడిఒలకు వినతిపత్రాలు అలందించామన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు కాకముందు తాము సెకండ్ ఎఎన్‌ఎంలుగా ఉండేవాలన్నారు. ఇప్పుడు అదే సేవలు అందిస్తున్నా బాధ్యత వేరే వారికి ఇస్తున్నారన్నారు. వేతనం వేరే వారికి ఇస్తే పని భారం కూడా వారికి అప్పజెప్పాలని వినతిపత్రంలో కోరారు.



వినతిపత్రాలు అందిస్తున్న సచివాలయం ఎఎన్‌ఎంలు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ప్రజాశక్తి-గోకవరం**

జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ ఎపిసిఎన్ యాప్, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని వీరలంకపల్లి గ్రామంలో రామకృష్ణ వ్యవసాయ క్షేత్రంలో మహిళలకు న్యూట్రీ గార్డెన్, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మహిళలందరూ ఇంటి ఆవరణలో తొమ్మిది నుంచి 12 రకాల ఆకుకూరలు, కాయగూరలు పెంచుకోవాలన్నారు. దీనివల్ల నిరంతర ఆదాయం, ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం మండలం ఎపిసి ఎన్ఎఫ్ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఆదర్శ రైతు కోరుపల్లి అప్పలస్వామి పాల్గొన్నారు.

## 'సిద్ధం' సభ జయప్రదానికి పిలుపు

**ప్రజాశక్తి-గోకవరం**

ఏలూరులో ఫిబ్రవరి 3న జరిగే 'సిద్ధం' సభను జయప్రదం చేయాలని వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం రంపఎర్రంపాలెంలో ఆయన నివాసం వద్ద వైసిపి నాయకులు, వాలంటీర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి సిద్ధం సభకు తరలివెళ్లడానికి బస్సులు ఏర్పాటు చేశామని దానికి తగిన విధంగా అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని పాటి రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ దంగేటి వెంకటరత్నం, వైసిపి మండల ప్రధాన కార్యదర్శి అడబాల అబ్బులు, జడ్‌పిహెచ్‌ఎస్ పిఎంసి చైర్మన్ సత్యవరపు పల్లయగుప్ల, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అందరికీ ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

**ప్రజాశక్తి - తాళ్లపూడి**

ప్రజలందరి ఆరోగ్యమే జగనన్న లక్ష్యమని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంఎల్ఎ తలారి వెంకట్రావు అన్నారు. పెద్దేవంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ వైద్య శిబిరంలో వైద్యులు అన్నపూర్ణ, చందన, భాగ్యలక్ష్మి, సాయికుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వరిగేటి శ్రావ్యశ్రీ తిగిరిపల్లి లిల్లీ గ్రేస్‌లకు సిఎం సహాయనిధిలో భాగంగా సాయం అందించేందుకు కృషి చేస్తానని ఎంఎల్ఎ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, జడ్‌పి వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, వైసిపి మండల అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు తోట రామకృష్ణ, గ్రామ కార్యదర్శి అలేఖ్య సువర్చల తదితరులు పాల్గొన్నారు.


## వైసిపి బిసి సెల్ జిల్లా సెక్రటరీగా సత్యగిరి

**ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్**



వైసిపి బిసిసెల్ జిల్లా సెక్రటరీగా డాక్టర్ చొల్లంగి సత్యగిరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోలి దేవకుమార్, జిల్లా సెక్రెటరీ జి.అశోక్, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ ప్రధాన కార్యదర్శి శ్రీరంగం బాలరాజు, సచివాలయం ఫోర్ కన్వీనర్ ఒంటెద్దు కృష్ణ, సచివాలయం-1 కన్వీనర్ ముత్యాల అనంతబాబుజాన్, సచివాలయం-4 కన్వీనర్ గూటం రాజు తదితరులు అభినందనలు తెలిపారు.


**కార్టూ'నిజం'**




# గాంధీకి ఘన నివాళి

**ప్రజాశక్తి - యంత్రాంగం**

గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లాలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేశారు. **రాజమహేంద్రవరం** కృష్ణానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలేపల్లితో పాటు పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు మాట్లాడారు. గాంధీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చింతాడ వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు దేవత సుధాకర్, బత్తిన చంద్రరావు, చామర్తి లీలావతి, ఐ.విజయలక్ష్మి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబి పాల్గొన్నారు. **తాళ్లపూడి** గాంధీ అడుగుజాడల్లో నడుచుకోవాలని శ్రీవిజేత హైస్కూల్ హెచ్ఎం డాక్టర్ జొన్నకూటి ప్రమోద్ కుమార్ అన్నారు. పాఠశాలలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలు మైథిలి, నాగ మనోజ్ఞ, సంజయ్‌లకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు నరేష్, రవికుమార్, హర్ష ప్రియ, భాగ్యలక్ష్మి, రిష మౌని పాల్గొన్నారు. **గోకవరం** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. రంపఎర్రంపాలెం రామాలయం వద్ద పంచాయతీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది కుష్టి వ్యాధి నిర్మూలన కోసం ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బాదంపూడి ప్రకాష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలం గౌరీపట్నంలో శ్రీ వెంకటేశ్వర గురుకుల విద్యాలయంలో గాంధీ వర్ధంతిని ప్రిన్సిపల్ బి.కోటేశ్వరరావులావణ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మానవత కన్వీనర్ మరియు దేవరపల్లి మండల బాలోత్సవ కమిటీ అధ్యక్షులు బలుసు సత్యనారాయణ పాల్గొన్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు దేవరపల్లి మండల బాలోత్సవ కార్యక్రమంలో గురుకుల విద్యాలయం నుంచి 72 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో ప్రతిభ కనబర్చారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల మానవత ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



రాజమహేంద్రవరం కాంగ్రెస్ కార్యాలయంలో...



గాంధీకి నివాళులర్పిస్తున్న నాయకులు

## మతసామరస్యం పాటించడమే నిజమైన నివాళి : సిపిఎం

**రాజమహేంద్రవరం**: మత సామరస్యాన్ని పాటించడమే గాంధీకి నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా శ్యామల సెంటర్‌లో గల స్థానిక స్వాతంత్ర్య సమరయోధుల పార్కులో గాంధీ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, నగర కార్యదర్శి బి.పవన్ మాట్లాడారు. గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో గాంధీ కీలకపాత్ర పోషించారన్నారు. గాంధీ నిరాడంబర జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. గాంధీ పరమత సహనాన్ని పాటించారని, అంటరాని తనం, అస్పృశ్యత లేని సమాజం కోసం పాటుపడ్డారని తెలిపారు. పరమత సహనాన్ని సహించలేని మతోన్మాది గాడ్సే గాంధీని హత్య చేశాడన్నారు. నేడు గాడ్సే ఓరసులు దేశాన్ని పాలిస్తున్నారని తెలిపారు. మతం పేరుతో ఉన్మాదాన్ని సృష్టిస్తున్నారన్నారు. దేశంలో ఆకలి, నిరుద్యోగం,పేదరకం పెరిగిపోతున్నాయని తెలిపారు. దేశంలో కార్మికులు, రైతులు ప్రజలు అంతా ఏకమై నేటి పాలకుల అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా, గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.

## నేరాలు ఘోరాలు

### పురుగుల మందు తాగిన వివాహిత మృతి

ప్రజాశక్తి-కొత్తపేట

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత పరిస్థితి విషమించడంతో మృతి చెందినది కొత్తపేట ఎస్ఐ డి.జ్వాలా సాగర్ తెలిపారు. మండలంలోని మోడేకుర్రు గ్రామ శివారు గొలకోటివారిపాలెనికి చెందిన గొలకోటి హేమభద్ర "రావుతో సత్యవేణికి ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. కొంతకాలంగా సత్యవేణి కడుపు నొప్పితో బాధపడుతోంది. ఈనెల 24న కడుపు నొప్పిని తాళలేక పురుగుల మందు తాగింది. స్థానికులు వెంటనే ఆమె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరంలో ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 29న పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతురాలి తల్లి చవాకులు సూర్యావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

### సారా తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సారా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఎస్ఇబి, పోలీసుల సంయుక్తంగా మంగళవారం మండలంలోని లంక గ్రామాల్లో సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెలిచేరు, ఆత్రేయపురం శివారు కుమ్మరిగూడెంలో సారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారి నుంచి 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టులో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించారని ఎస్ఐ బి.వై.కిరణ్ కుమార్ తెలిపారు.

### ఉద్యోగిపై దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మత్స్యశాఖ సహాయకుడు పరుశురాంపై వైసిపి నాయకుడు రావు చిన్నారావు, వైసిపి కార్యకర్తలు దాడి చేసిన ఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు పరుశురామ్‌పై సోమవారం ఉన్నతాధికారుల సమక్షంలోనే వైసిపి నాయకుడు రావు చిన్నారావు, ఆయన అనుచరులు దాడి చేసిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. దీనిపై బాధితుడుతోపాటు, మత్స్య శాఖ ఉన్నతాధికారి సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రాజకీయ ఒత్తిళ్లతో పోలీసులు వారిచ్చిన ఫిర్యాదును తీసుకునేందుకు సిద్ధపడలేదు. కేసు పెట్టకుండా బాధితుడ్ని తీవ్రమైన ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సోమవారం రాత్రి దాడికి పాల్పడిన రావు చిన్నారావు బాధితుడికి క్షమాపణ చెప్పినట్లు ప్రచారం జరిగింది. అయితే మంగళవారం ఉద్యోగ సంఘ నాయకులతో బాధితుడు పరుశురామ్ స్టేషన్‌కు వచ్చి రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వడంతో తప్పై వైసిపి నాయకుడు రావు చిన్నారావు, ఆయన అనుచరులు దుర్భాషలాడుతూ దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పిఠాపురం సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. ప్రాథమిక విచారణ అనంతరం ఎస్ఐ స్వామి నాయుడు కేసు నమోదు చేశారు.

### స్టేషన్‌లో లొంగిపోయిన గంజాయి కేసు నిందితుడు

ప్రజాశక్తి - గండేపల్లి

గంజాయి కేసులో నిందితుడు స్థానిక పోలీస్‌స్టేషన్లో లొంగిపోయాడు. ఈ నెల 22న పాడేరు ప్రాంతం నుంచి గుంటూరుకు గంజాయిని రవాణా చేస్తూ గండేపల్లి శివారులో పోలీసులు తనిఖీల్లో షేక్ బాజీబాబా అనే వ్యక్తి దొరికిపోయాడు. ఈ రవాణాలో మరో ముద్దాయి అయిన గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కొలనుకొండ గ్రామానికి చెందిన ముక్కాల ప్రకాశరావు తప్పించుకుని పారిపోయాడు. అయితే మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆ ముద్దాయి గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. జగ్గంపేట సిఐ లక్ష్మణరావు, ఎస్ఐ ఎన్.రామకృష్ణ ఆధ్వర్యంలో ఆ ముద్దాయిని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

### వెండి వస్తువులు, నగదు సీజ్

ప్రజాశక్తి-కడియం

కడియం మండలం పొట్టిలంక గ్రామం జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక చెక్ పోస్ట్‌లో మంగళవారం సోదాలు నిర్వహిస్తుండగా, ఒక కారులో బిల్లులు లేకుండా తీసుకుని వెళ్తున్న రూ.1.50 లక్షల నగదు, మరో కారులో ఎటువంటి బిల్లులు లేకుండా తీసుకుని వెళ్తున్న 6 కేజీల వెండి వస్తువులను సీజ్ చేసినట్లు కడియం సిఐ తులసీధర్ తెలిపారు. వెండివస్తులు విలువ రూ.4లక్షలు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా ఎక్కువ మొత్తంలో నగదు గాని, వస్తువులు గాని తీసుకుని వెళ్లేటప్పుడు తగిన ఆధారాలను వెంట పెట్టుకోవాలన్నారు. లేకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో కడియం ఎస్ఐ అశ్వాక్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ బాబు

## మంత్రి వేణు, ఎంఎల్ఏ జక్కంపూడి రాజా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వేణు

కుట్ర, కుతంత్రాలు, మోసం, అబద్ధాలకు కేరాఫ్ నారా చంద్రబాబునాయుడు అని మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంఎల్ఏ జక్కంపూడి రాజా అన్నారు. ఎవి అప్పారావు రోడ్డు శ్రీనివాస నగర్‌లోని ఎంఎల్ఏ కార్యాలయంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడారు. సోమవారం రాత్రి జరిగిన 'రా కదలిరా' సభలో పెత్తందారులు, పేదలు అంటూ చంద్రబాబు గొప్పగా నీతులు చెప్పారన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేని ఘనత ఆయనదేనన్నారు. మాట ప్రకారం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని అందుకే జగన్ పట్ల ప్రజలకు విశ్వాసం ఏర్పడిందన్నారు. వివిధ పథకాల ద్వారా పేదలకు సాయం అందిస్తున్న జగనను ఓడించాలని పవన్ కళ్యాణ్ అనడం, అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ఆరు హామీలు కూడా అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి జగనని సైకో అని విమర్శిస్తూ చంద్రబాబు సైకోలా ప్రవర్తిస్తున్నారన్నారు. ఎంఎల్ఏ జక్కంపూడి రాజా మాట్లాడుతూ వెన్నుపోటు, మోసం, అబద్ధాల ప్రచారం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యని విమర్శించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా చేసిన హంగామా కారణంగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ముందుగా దీనికి క్షమాపణలు చెప్పాక ఏదైనా చంద్రబాబు మాట్లాడాలని ఆయన సూచించారు. తెలంగాణలో ఒక పార్టీతో ఇక్కడ మరో పార్టీతో జతకట్టే రాజకీయ వ్యభిచారిగా చంద్రబాబు నిలిచారన్నారు. రాజానగరం నియోజకవర్గంలో టిడిపి గెలిచే అవకాశం లేదని తెలిపోవడంతో, ఆ సీటును జనసేనకు తాకట్టు పెట్టారన్నారు. ఎవరో రాసిస్తే మాట్లాడి, ప్రజలను ఏ మార్గాలని చూపిద్దని ఆయన హితవు పలికారు. రాజానగరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఆయన ఈ సందర్భంగ తెలిపారు.

# రాష్ట్రానికి చంద్రబాబు తీరని ద్రోహం

## విలేకర్ల సమావేశంలో ఎంపీ భరత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసి ద్రోహి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. మంగళవారం నగరంలోని జెఎన్ రోడ్డు ఎకెసి కళాశాలకు అనుకుని ఉన్న పార్కులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎపికి ప్రత్యేక హోదా రాకుండా చేసింది టిడిపి చంద్రబాబే అన్నారు. పోలవరం ప్రాజెక్టును సర్వ నాశనం చేసింది చంద్రబాబే అన్నారు. ఈ విషయంలో టిడిపి నేతలు, ఇంజినీరింగ్ అధికారులు ఎంతమందిని తీసుకొచ్చినా తాను ఒక్కడినే చర్చకు వస్తానని, చంద్రబాబుకు ఆ దమ్ము ధైర్యం ఉందా అని సూటిగా ప్రశ్నించారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్లు సీఎం చేశానని గొప్పలు చెప్పుకోవడం తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గాన్ని అయినా అభివృద్ధి చేశారా? అన్నారు. తాను రాజమండ్రిలో చేసిన అభివృద్ధిలో నాలుగోవంతు అయినా చేశారనా అని ప్రశ్నించారు. పుష్కరాలకు రూ.2 వేల కోట్లు శాంక్షన్ చేశావని చెప్పుకోవడం తప్పిస్తే.. ఆ నిధులతో రాజమండ్రిలో ఏం చేశారో చెప్పగలరా అన్నారు. తాను నాలుగున్నరేళ్లలో రూ.400 కోట్లతో రాజమహేంద్రవరం రూపు రేఖలు మార్చానన్నారు. రాష్ట్ర, జాతీయ సమస్యలపైన లోక్‌సభలో ఎక్కువగా మాట్లాడింది తానేనన్నారు. ఏమైనా దమ్ము ఉంటే రాజమహేంద్రవరంలో తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఆవ భూములో రూ.150 కోట్లు కొట్టేశానని, వర్కులో 15 శాతం తీసుకుంటానని ఆరోపణలు చేయడం కాదు, వాటిని నిరూపించగలరా అని ప్రశ్నించారు. ఏ ఒక్కటి నిరూపించినా రాజకీయాలు వదిలేస్తానన్నారు. నగరంలో ఎకెసి పార్కు పేరు అలాగే ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి పోలింగ్‌బూత్స్ ఇన్‌ఛార్జిగా అజ్జరపు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం నగరం వైసిపి తరుపున పోలింగ్ బూత్స్ ఇన్‌ఛార్జిగా అజ్జరపు శ్రీనివాసరావు(వాసు) నియమితులయ్యారు. ఈ విషయాన్ని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ మంగళవారం వెల్లడించారు. వాసు వైసిపిలో సీనియర్ నాయకునిగా ఉన్నారు. మాజీ కార్పోరేటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం వైసిపి 48వ వార్డు ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ నియామకం జరిగింది.

### ఎన్ఎంఎంఎస్‌లో చాగల్లు విద్యార్థుల ప్రతిభ

**చాగల్లు :** స్థానిక చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులు వి.కార్తీక్, బి.అనుపమ ఇటీవల జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ప్రతిభ కనబర్చారు. వారిని ఎంఇఒ-2 సుధాకర్ అభినందించారు. అలగే వారికి శిక్షణనిచ్చిన గణిత ఉపాధ్యాయులు మోహన కృష్ణను పలువురు అభినందించారు. గణిత ఉపాధ్యాయులు వి.శ్రీనివాస్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపధ్యాయులు టి.సత్తిరాజు, సాయిరాం శర్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తాళ్లపూడి :** తాళ్లపూడిలో బుధవారం విద్యుత్ స్తంభాల మెయింటినెన్స్ కార్యక్రమాల్లో భాగవంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల వరకు తిరిగి మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు. ఈ సమయంలో తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ప్రక్కిలంక సబ్ స్టేషన్ ఎఇ వెంకట్రావు కోరారు.

### ద్వారకాతిరుమల రోడ్డుకు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి వనిత

**నల్లజర్ల :** నల్లజర్ల మండలం దూబచర్ల నుంచి ఏలూరు జిల్లా ద్వారకాతిరుమలకు సుమారు 9 కిలోమీటర్ల పొడవున రోడ్డు పనులకు మంగళవారం హోం మంత్రి తానేటి వనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికలు దగ్గరలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రజల కోసం సుమారు రూ.6.26 కోట్ల నిధులను రోడ్డు కోసం విడుదల చేశారన్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాడిగడప బాలయ్య, పంచాయతీ కార్యదర్శి బి.రత్నం నల్లజర్ల సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కారుమంచి రమేష్, నాయకులు బొప్పన సత్యనారాయణ, తెలికిచర్ల సర్పంచ్ బండి చిట్టి, జగన్నాథపురం సర్పంచ్ చల్లారి రామశ్రీనివాస్, నాయకులు పండు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### కబడ్డీ విజేత చిక్కాల సచివాలయం జట్టు

**చాగల్లు :** నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర కబడ్డీ పోటీల్లో చిక్కాల సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. ఖోఖోలో తృతీయ స్థానం పొందింది. క్రీడాకారులకు సర్పంచ్ కొయ్యమణి, సొసైటీ చైర్మన్ సుంకర రాయుడు మెడల్స్, ట్రోఫీని అందజేశారు. క్రీడాకారులకు సొసైటీ అధ్యక్షులు సుంకర రాయుడు నగదు ప్రోత్సాహం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ కరీంసాహెబ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పిఇటి.స్వామి, కబడ్డీ పోటీల కన్వీనర్ చదలవాడ రాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### 'బాబు వయస్సుకు తగ్గట్టుగా మాట్లాడాలి'

ప్రజాశక్తి - గోపాలపురం

చంద్రబాబు నాయుడు వయస్సుకు తగ్గట్టుగా మాట్లాడాలని, 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు కూటమి లేకుండా ఏనాడైనా ఎన్నికల్లో పోటీ చేశారా? అని వైసిపి ఎస్‌సి సెల్ నాయకుడు సాలి వేణు ప్రశ్నించారు. సోమవారం రాజమండ్రిలో జరిగిన సభలో కొవ్వూరు చెత్త గోపాలపురం, గోపాలపురం చెత్తను కొవ్వూరుకు మార్చారని చేసిన వాఖ్యలను చంద్రబాబు వెనక్కి తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో పాకయరావు పేట నుంచి చెత్తను తీసుకొచ్చి కొవ్వూరులో నిలబెట్టిన సంగతి మరిచిపోయారని ఆయన గుర్తు చేశారు.

### సమస్యలపై ఐక్యంగా ముందుకు...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమసల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని సెల్‌ఫోన్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల సెల్ ఫోన్ టెక్నీషియన్స్ అసోసియేషన్ నాయకుల కార్యవర్గ సమావేశం నగరంలోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు జెఎసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు పలు సమస్యలపై పోరాడేందుకు కార్యచరణ రూపొందించారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల జెఎసి చైర్మన్‌గా బి.వేణుగోపాల్, వైస్ చైర్మన్‌గా రమేష్, ప్రధాన కార్యదర్శిగా నాలి హేమంత్, గౌరవ సలహాదారులుగా మహ్మద్ ఆరిఫ్, పివి.రాజేష్‌లను ఎన్నుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా జోనల్ జెఎసి కన్వీనర్‌గా మహ్మద్ ఖలీల్, కాకినాడ జిల్లా కన్వీనర్‌గా పాపారావు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్‌గా షేక్ షబ్బీర్, పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్‌గా రవి ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులను ఘనంగా సత్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి

### పంచాయతీ నిర్ణయించిన ధరలకే చేపలు అమ్మాలి

ప్రజాశక్తి- గోకవరం

గ్రామ పంచాయతీ నిర్ణయించిన ధరలకే చేపలను ఆమ్మాలని గోకవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోకవరం పంచాయతీ కార్యాలయంలో చేపల దుకాణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ చేపల దుకాణాలు వద్ద కాటా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీ నిర్ణయించిన ధరలకు మాత్రమే అమ్మాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వీటిని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో చేపల దుకాణదారులు, పంచాయతీ సిబ్బంది, అబ్రహం పాల్గొన్నారు.

### టిడిపితోనే నాయీ బ్రాహ్మణుల పయనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



నాయి బ్రాహ్మణుల పయనం ఎప్పుడూ టిడిపితోనే ఉంటుందని ఆ సంఘం నాయకులు తెలిపారు. మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో టిడిపి నాయీ బ్రాహ్మణ జిల్లా సాధికార సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమితి రాష్ట్ర కన్వీనర్ వైద్యం శాంతారాం, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమాన్ని కోరుకునేది రాష్ట్రంలో ఏదైనా రాజకీయ పార్టీ ఉంది అంటే అది టిడిపి మాత్రమే అన్నారు. ఆదరణ పథకం పని ముట్లు అందచేయడం, బిసి కార్పొరేషన్ ద్వారా అలాగే నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించిందన్నారు. జగన్ పాలనలో మాటలు తప్పితే చేతల్లేవన్నారు. పలువురు నాయీ బ్రాహ్మణ సభ్యులు మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబం ఎప్పుడూ నాయీ బ్రాహ్మణులకు తోడుగా ఉందన్నారు. టిడిపి గెలుపునకు తామంతా సహకరిస్తామన్నారు. ఆదిరెడ్డి శ్రీనివాస్‌ని ఎంఎల్ఏగా గెలిపించుకుంటామన్నారు. జిల్లా రాజమహేంద్రవరం సాధికారిక సమితి అధ్యక్షులు అలజంగి దేముడు అధ్యక్షతన, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశంలో తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో టిడిపి నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, బిసి సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, కొయ్యల రమణ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటి దస్తావేజు పోయినది**

ఉండమట్ల సత్యనారాయణ, తండ్రి: చంద్రరావు, డోర్ నెంబర్: 4-4, జెడ్.మేడపాడు, మండపేట మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్. నాకు అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలంలోని జెడ్.మేడపాడు వంతెన మీద గల కిళ్ళీ కొట్టు బిల్డింగ్‌నకు సంబంధించిన **దస్తావేజు నెంబరు 3219/2016** ఒరిజినల్ లింగ్ డాక్యుమెంట్ ఇల్లు మారుతున్న నేపథ్యంలో కేశవరం నుండి జెడ్.మేడపాడు వెళతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

**ఉండమట్ల సత్యనారాయణ**
**S/o. చంద్రరావు, డోర్ నెం. 4-4**
**జెడ్.మేడపాడు, మండపేట మండలం**
**డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా**
**సెల్: 9063337826**

**దస్తావేజులు పడిపోయినవి**

అయినవిల్లి మండలం, నల్లచెరువు గ్రామ శివారు వర్రేపాలెంనకు చెందిన వర్రే బుల్లిరాజు, తండ్రి: తాతారావుకు చెందిన నేదునూరు గ్రామం 1) రి.సర్వే నెం. 489/7, 2) రి.సర్వే నెం. 489/6, 3) రి.సర్వే నెం. 489/8, 4) రి.సర్వే నెం. 489/7 లలో మొత్తం య. 2.26 సెంట్లునకు సంబంధించిన రిజిస్ట్రరు దస్తావేజు నెం. 4103/1961 మరియు 4104/1961 ఒరిజినళ్లు ఇంటి నుండి ముక్కామల వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

**వర్రే బుల్లిరాజు, తండ్రి: తాతారావు,**
**వర్రేపాలెం, అయినవిల్లి మండలం**
**సెల్: 84660 62628**

**డాక్యుమెంటు పోయినది**

కిర్లంపూడి మండలం, కిర్లంపూడి గ్రామంలో నివసించుచున్న లేటు వేగి వీరబాబు గారి కుమార్తె వేగి స్వాతి సంతోషి అనే నాకు ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, కొమడవోలు గ్రామంలో ఆర్.ఎస్. నెం. 13/2, య. 18.81 సెంట్లులో తూర్పు వైపు య. 5.00 సెంట్లు నా తాలూకా లేఅవుట్ చేసిన భూమిలో **డాక్యుమెంటు నెంబరు 1715/2008** ఏలూరు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంటు కిర్లంపూడి నుండి రాజుపాలెం వెళ్ళే దారిలో జారి పడిపోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌లో తెలియజేయగలరు.

**వేగి స్వాతి సంతోషి**
**యల్లపువారి వీధి, కిర్లంపూడి**
**తూర్పుగోదావరి జిల్లా**
**సెల్: 8125929999**

**మహారాజశ్రీ రాజమహేంద్రవరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి సముఖమునకు**
**ఓ.యస్. నెం. 83/2023**

*యెదిరి:*
పురోహిత్ సందీప్ **-వాది**
మరియు
యర్రా సూర్యకుమారి వగైరాలు **-ప్రతివాదులు**

*To:*
***D-2:*** యర్రా శివకుమార్, తండ్రి: లేటు భాస్కరరావు, డోరు నెం. 1-88, హుక్కుంపేట - 533107, రాజమహేంద్రవరం రూరల్. **-2వ ప్రతివాది**

**నోటీసు**

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులపై ది. 23-03-2024వ తేదీ గల క్రయ అగ్రిమెంటు అమలు నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసినారు. సదరు దావా గ్రంధంలో 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 06-02-202వ తేదీన వాయిదా అయివున్నది.** కావున ఆరోజున 2వ ప్రతివాది హాజరై ఆక్షేపణలు దాఖలు చేసుకొనవలెను. లేనిచో వారి పరోక్షమున దావా తీర్మానించబడును.
*(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)*

**P.L.N.PRASAD**
**P.DHAKSHINA MURTHY**
Advocate & Notary
Rajamahendravaram Rajamahendravaram
29-01-2024 Cell: 9849587025

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**
**M.V.O.P. No. 361/2019**

*Between:*
Karri Srinivas ***...Petitioner***
AND
K.Vinod and Others
***...Respondents***

***R-2:*** Kanamarlapudi Ranga Rao, S/o. Mallesam, Hindu, aged 47 years, Owner of Lorry AP 16 TY 914, R/o. D.No. 6-975/2, Dharmapuri Street, Jaggayyapeta Town and Mandal, Krishna Dist., ***...2nd Respondent***

పై నంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 05-2-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
*(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)*

రాజమండ్రి **డి.సత్యనారాయణమూర్తి**
30-1-24 అడ్వకేటు, రాజమండ్రి

**పింఛను పుస్తకం (PPO) పోయినది**

గంటి లక్ష్మీకాంతం, W/o. లేటు వెంకటేశ్వరరావు, Ex-TT, BSNL, రాజమహేంద్రవరం. నాయొక్క Family Pension Book నా నివేశ స్థలం లాలాచెరువు నుండి నా ఉద్యోగ ప్రదేశం గోకవరం బస్టాండ్‌కు ఆటోలో వస్తుండగా పోయినది అని, కావున నా యొక్క **PPO No. 501997122109112** గల పుస్తకం ఎవరికైనా దొరికినచో ఈక్రింది చిరునామాకు అందించగలరని కోరుచున్నాను.

**గంటి లక్ష్మీకాంతం, Gr. 'D'**
**BSNL Staff Quarters, Lalacheruvu,**
**Rajamahendravaram, E.G.Dist., A.P.**
**సెల్: 9492826553**

**మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 135/2003**

*Between:*
శీలం సతీష్ **-వాది**
AND
బొంతు శ్రీనివాసరావు, S/o. సత్యనారాయణ, వేమగిరి తోట, కడియం మండలం, రాజమండ్రి JCJC. **-ప్రతివాది**

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపించినను తప్పించుకుంటున్నందున కోర్టు వారి ఆదేశముపై ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది. పై గ్రంధము **దివి. 01-3-2024వ తేదీకి ప్రతివాది హాజరు నిమిత్తము వాయిదా వేయటమైనది. పై తేదీన ఉదయం 10.30 ని॥లకు** కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేని పక్షమున ప్రతివాది పరోక్షమున పై గ్రంధము తీర్మానము జరుగునని యిందుమూలముగా తెలియచేయడమైనది.
*(By Order of the Court)*

**S.V.V.S.N.MURTHY**
ఆలమూరు Advocate & Notary
27-1-2024 Alamuru, Cell: 9490353522

**మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 87/2003**

*Between:*
Canara Bank, మండపేట **-వాది**
AND
***D-2:*** కట్టా నాగేంద్ర, S/o. వెంకటేశ్వరరావు, డో.నెం. 36-11-2/1, సైదులుపేట, మండపేట.
***D-3:*** నరాకుల రామారావు, S/o. సత్యనారాయణమూర్తి, డో.నెం. 1-102, మారేడుబాక, ఆలమూరు JCJC. **-ప్రతివాద్లు**

పై దావాలో ప్రతివాద్లుకు ఎన్నిసార్లు సమన్లు పంపించినను Evade చేయుచున్నందున కోర్టు వారి ఆదేశములు పై యిందుమూలముగా తెలియచేయునది ఏమనగా, పై గ్రంధము పై ప్రతివాదులు హాజరు నిమిత్తము **దివి. 01-3-2024వ తేదీకి వాయిదా వేయటమైనది. ఆ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనిచో పరోక్ష తీర్మానము జరుగునని యిందుమూలముగా తెలియచేయటమైనది.
*(By Order of the Court)*

**S.V.V.S.N.MURTHY**
ఆలమూరు Advocate & Notary
27-1-2024 Alamuru, Cell: 9490353522

**Summons & Notices**
**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: RAMACHANDRAPURAM**
**I.A.NO. 829/2022 in O.S.No. 66/2022**
**&**
**O.S.No. 66/2022**

*BETWEEN:*
CHINTA SIVANNARAYANA REDDY
***...Petitioner & Plaintiff***
AND
GOLUGURI SUBBA REDDY
***...Respondent & Defendant***

*To*
GOLUGURI SUBBA REDDY SON OF SATYANARAYANA REDDY., AGE: 34 YRS, RESIDNT OF DOOR NO. 1-121, MAHENDRAWADA VILLAGE, ANAPARTHI MANDAL., ANAPARTHI JCJC LIMITS

Please take notice that the above named Plaintiff has filed the above suit for recovery of amount., and also filed an above IA for attachment of the schedule proeprty and also for other reliefs mentioned therein., against you and the Plaintiff that the said suit, stands posted to **26-02-2024** for your appearance. On that you have to appear in person or through an Advocate **at 10-30 A.M.** before the Court referred above. Otherwise the above case will be decided exparte.
*(BY ORDER OF THE COURT)*

**TANTRAVAHI SUBBA RAO,** BSCBL
**R.V.G.SUBBA RAO,** BSCBL
**(Mani Babu)**
ADVOCATES FOR PLAINTIFF, RAMACHANDRAPURAM
DT. 25-01-2014 EG DIST

**CHANGE OF NAME**

I, **KOVIRI YESU DASS,** S/o. Koviri Bangarayya, D.No.48-4-40, Suradavari Street, Municipal School, Golilapeta, Kakinada (Urban), Kakinada District, Andhra Pradesh - 533002, have been changing my name from **KOVRI YESU** (Old Name) to **KOVIRI YESU DASS** (New Name). Henceforth I am being called as **KOVIRI YESU DASS** (New Name). This is for all records.

**మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.No.1199/2023**

Between:
గొరుసు వెంకటలక్ష్మి ...వాది
and
మహమ్మద్ ఆహ్మద్ ఆలీషా వగైరాలు ...ప్రతివాదులు

**To:** ప్రతివాదులు:
**1) మహమ్మద్ అహ్మద్ ఆలీషా,** S/o. మహ్మద్ హుస్సేన్ షా (లేటు), వయస్సు 57 సం॥లు, డో.నెం. 15-5-8, గాబువారి వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ
**2) మహమ్మద్ బషీరున్నీసా,** W/o. మహమ్మద్ అహ్మద్ ఆలీషా, వయస్సు 48 సం॥లు, డో.నెం. 15-5-8, గాబువారి వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ
**3) మహమ్మద్ హుస్సేన్,** D/o. మహమ్మద్ అహ్మద్ ఆలీషా, వయస్సు 30 సం॥లు, డో.నెం. 15-5-8, గాబువారి వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ

పై నెంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం 1 to 3 ప్రతివాదులు అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**12-02-2024** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**గొరుసు రాజకీర్తి,** అడ్వకేట్
**డో.నెం.15-2-15, గొరుసువార వీధి**
**రామకృష్ణారావు పేట, కాకినాడ, సెల్: 9703869199**

**ప్రకటన**

**మహారాజశ్రీ డా॥ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అథారిటీ అండర్ వర్క్మెన్ కాంపెన్ శేషన్ ఏక్ట్ అండ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ అమలాపురం.**
**E.C.M.P.No.2/2023**

**Between:**
**జంగా బాలాజీ మరియు ఇద్దరు**
**..... అప్లికెంట్లు**
**మరియు**
**వీరగన్ని సుజాత, W/o. రాధాకృష్ణ. డోర్ నెం.17-1-3/1, టి.టి.డి.కళ్యాణ మండపం, ఆలమూరు రోడ్, మండపేట, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు ఇంకొకరు**
**...ఆపోజిట్ పార్టీలు**

పై నెంబరు పిటీషన్‌లో 1వ ఆపోజిట్ పార్టీ అయిన వీరగన్ని సుజాత **W/o.** రాధాకృష్ణ గార్కి శ్రీ కోర్ట్ వారు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 1వ ఆపోజిట్ పార్టీ అయిన వీరగన్ని సుజాత గార్కి నోటీసు అమలు నిమిత్తం ఈ పేపర్ నోటీసు ప్రకటన ద్వారా వారి హాజరు నిమిత్తం ది.వి.**08-02-2024**న ఉదయం 10.30 నిమిషములకు పై కోర్ట్ వారి ఎదుట స్వయముగా గాని వారి న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్ నందు మీ పరోక్షముగా తీర్మానించబడును.

**వాయిదా తేది: 08-02-2024**
అమలాపురం **దాకారపు ఎరకయ్య,** అడ్వకేట్
తేది:27-1-2024 అమలాపురం

**మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A. No.593/2023 in O.S.No.1199/2023**

Between:
గొరుసు వెంకటలక్ష్మి ...పిటిషనర్/వాది
and
మహమ్మద్ ఆహ్మద్ ఆలీషా వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

**To:** రెస్పాండెంట్స్:
**1) మహమ్మద్ అహ్మద్ ఆలీషా,** S/o. మహ్మద్ హుస్సేన్ షా (లేటు), వయస్సు 57 సం॥లు, డో.నెం. 15-5-8, గాబువారి వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ
**2) మహమ్మద్ బషీరున్నీసా,** W/o. మహమ్మద్ అహ్మద్ ఆలీషా, వయస్సు 48 సం॥లు, డో.నెం. 15-5-8, గాబువారి వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ
**3) మహమ్మద్ హుస్సేన్,** D/o. మహమ్మద్ అహ్మద్ ఆలీషా, వయస్సు 30 సం॥లు, డో.నెం. 15-5-8, గాబువారి వీధి, రామకృష్ణారావుపేట, కాకినాడ

పై నెంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ నిమిత్తం 1 to 3 ప్రతివాదులు అయిన మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ తాలూకు ఆస్థిని తోడజప్తు చేయమని కోరుతూ I.A. No.593/2023గా పిటిషన్ కూడా దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్లలో శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**12-02-2024** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**గొరుసు రాజకీర్తి,** అడ్వకేట్
**డో.నెం.15-2-15, గొరుసువార వీధి**
**రామకృష్ణారావు పేట, కాకినాడ, సెల్: 9703869199**